క్లుప్తంగా

మంత్రి తుమ్మలను కలిసిన అధికారులు


మంత్రి తుమ్మలను సత్కరిస్తున్న అధికారులు

సత్తుపల్లి: రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావును వ్యవసాయశాఖ అధికారులు ఏడీఏ యు.నర్సింహారావు, ఏఓ శ్రీనివాసరావు, రామ్మోహన్, మున్సిపల్ కమిషనర్ కె.సుజాత మంగళవారం డాక్టర్ కూసంపూడి నర్సింహారావు నివాసంలో కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎరువులు, పురుగుమందుల వ్యాపారులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ రామానుజం, చల్లగుళ్ల నర్సింహారావు ఉన్నారు.

నేడు క్యాంపు కార్యాలయం అప్పగింత

సత్తుపల్లి: పట్టణంలోని ద్వారకాపురి కాలనీలోని సత్తుపల్లి ఎమ్మెల్యే కార్యాలయాన్ని బుధవారం సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయికి రోడ్లు, భవనాలశాఖ అప్పగించనుంది. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు.

కంటి వైద్యశిబిరం

సత్తుపల్లిరూరల్: ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. మంగళవారం స్థానిక జవహర్‌నగర్‌లోని సంఘ భవనంలో ఖమ్మం శరత్ ఐమ్యాక్స్ ఆస్పత్రి వైద్యులు రవి, పృథ్వీ ఈ పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని తెలిపారు. చెంచిరెడ్డి, యూనిట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేశవరెడ్డి, బద్రుద్దీన్, ప్రకాశరావు, వెంకటరత్నం, సుబ్బారావు, సాంబశివరెడ్డి, మధుసూదన్‌రాజు, సత్యనారాయణ పాల్గొన్నారు.

అన్నదానం

మధిరరూరల్: మండల పరిధిలోని ఆత్కూరు క్రాస్ రోడ్డులో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద మంగళవారం నిరుపేదలకు అన్నదానం చేశారు. రంగా హనుమంతరావు, మధులత, సార్య, కంభంపాటి శ్రీనివాసరావు, నాగలక్ష్మి పాల్గొన్నారు.

అన్నం ఫౌండేషన్‌లో..

కొణిజర్ల: మండలంలోని తనికెళ్లకు చెందిన యాసా శాంతమ్మ వర్ధంతి సందర్భంగా ఖమ్మం అన్నం సేవా ఫౌండేషన్‌లో శాంతమ్మ కూతురు అల్లుడు పకిడిగుమ్మల సరస్వతి, శ్రీనివాస్‌లు అన్నదానం నిర్వహించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ అన్నం శ్రీనివాసరావు, పద్మతిలకం, రాధమ్మ, ఆనంద్ పాల్గొన్నారు.

పరామర్శ..

ఎర్రుపాలెం: మాజీ జెడ్పీటీసీ అంకసాల శ్రీనివాసరావు సతీమణి రాజేశ్వరి మృతి చెందగా మండలంలోని జమలాపురంలో మంగళవారం జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ రాజేశ్వరీ మృతదేహానికి నివాళులర్పించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో ఎంపీపీ దేవరకొండ శిరీష, జెడ్పీటీసీ శీలం కవిత, కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఎం మండలాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, పంబి సాంబశివరావు, దివ్వెల వీరయ్య, డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, ఏఎంసీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, పలువురు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

తల్లాడ: మండలంలోని పినపాక ఫీడర్‌లో బుధవారం నాడు మరమ్మతుల దృష్ట్యా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా బంద్ చేయనున్నట్లు విద్యుత్ ఏఈ రాజేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెడ్డిగూడెం, మంగాపురం, గొల్లగూడెం, అంబేడ్కర్ నగర్ గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో కోత ఉంటుందని పేర్కొన్నారు.

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కల్లూరు రూరల్: గురుకులాల్లో 2024–25 సంవత్సరానికి గాను ఐదో తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కల్లూరు గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం నాలుగవ తరగతి చదువుతున్న వారు అర్హులని, బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.100లు చెల్లించి ఆన్‌లైన్‌లో ఈనెల 6 వరకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

కవితల పోటీల్లో ప్రతిభ

సత్తుపల్లి: తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కవితల పోటీలో సత్తుపల్లికి చెందిన రిటైర్డ్ హెచ్‌ఎం రామిశెట్టి రమణమూర్తి ప్రథమ స్థానం సాధించారు. ఖమ్మంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా బహుమతి అందుకున్నారు. సత్తుపల్లిలోని విశ్వశాంతి విద్యాలయంలో తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తుండగా మంగళవారం పాఠశాలలో ప్రిన్సిపాల్ పి.నాగేశ్వరరావు, ఎస్.సత్యనారాయణ, ఉపాధ్యాయులు సత్కరించారు.

నిఘా ఉన్నా.. లేనట్టే..!

వైరాలో ఎక్కడా పనిచేయని సీసీ కెమెరాలు


- 'మహాలక్ష్మి'తో బస్టాండ్‌లో పెరిగిన రద్దీ
- సర్వసాధారణంగా మారిన చోరీలు
- లబోదిబోమంటున్న ప్రయాణికులు
- అయినా పట్టింపులేనట్లుగా పోలీసుల తీరు


వైరాలో బస్సు ఎక్కే సమయాన రద్దీ

వైరా: టెక్నాలజీ పెరిగిపోయింది. ప్రతీ ఘటన సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. కానీ వైరాలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు రెండేళ్లుగా పని చేయకున్నా ఇక్కడి అధికారులకు పట్టడం లేదు. దీంతో రద్దీ ప్రాంతాలు, ఆర్టీసీ బస్టాండులో సైతం తరుచూ దొంగతనాలు జరుగుతున్నాయి. దీంతో బాధితులు లబోదిబోమంటున్న ఘటనలు రోజు జరుగుతూనే ఉన్నాయి. నియోజకవర్గ కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్, మధిర రోడ్డు, పాతబస్టాండ్ సెంటర్, క్రాస్ రోడ్డు, రిజర్వాయర్‌కు వెళ్లే ప్రధాన రహదారి ఈ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. కానీ అవి పనిచేస్తున్నాయా, లేదా అనేది పర్యవేక్షించడాన్ని మర్చిపోయారు.

బస్టాండ్‌లో రోజుకో సెల్‌ఫోన్ మాయం..

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టడంతో ఆర్టీసీ బస్టాండ్ రద్దీగా మారింది. నిత్యం 200లకు పైగా ఆర్టీసీ బస్సులు, సుమారు 50 వేల మందికి పైగా ప్రయాణికులతో ఆర్టీసీ ప్రాంగణం కిక్కిరిసిపోతుంది. ఈ క్రమంలో పిక్‌పాకెట్, సెల్‌ఫోన్ దొంగతనాలు నిత్యం జరుగుతున్నాయి. బాధితులు సెల్‌ఫోన్ పోగొట్టుకోవడంతో లబోదిబోమంటూ పోలీస్‌స్టేషన్‌కు పరుగుతు తీసిన ఫలితం లేకుండా పోతుంది. మహిళలు, యువతియవకులు వివిధ పనుల నిమిత్తం బస్టాండ్‌కు వచ్చి వెళ్తుంటారు. అటు పోలీసులు లేకపోవడంతో సెల్‌ఫోన్ దొంగలు అవలీలగా ఫోన్లు మాయం చేస్తున్నారు. ఇటీవల ఆర్టీసీ బస్టాండ్‌లో 15 సెల్‌ఫోన్లు దొంగతనం కావడం పోలీసుల పనితీరును తెలియజేస్తోంది. రద్దీగా ఉండడంతో తరుచూ దొంగతనాలు జరుగుతున్న ఇక్కడి పోలీసులు తమకి ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.



బస్టాండ్‌లో పని చేయని సీసీ కెమెరాలు


పాత బస్టాండ్ ఏరియాలో అలంకారప్రాయంగా..

అలంకారప్రాయంగా..

వైరాలో జాతీయ ప్రధాన రహదారిపై పోలీస్‌శాఖ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు అలంకారప్రాయంగా మారాయి. పేరుకు మాత్రం కెమెరాలు ఉన్నాయే కానీ అవి పని చేయడం లేదు. ప్రమాదాలు జరిగినప్పుడు కూడా వాహనదారులు ఆగకుండా వెళ్లిపోవడం వలన వారిని గుర్తించే అవకాశం లేకుండా పోతుంది. ఇటీవల రాత్రి వేళల్లో చోరీలో జరిగినప్పుడు కూడా దొంగలు చోరీ చేసి తిరిగి వెళ్తున్నప్పుడు సీసీ కెమెరాలు పని చేసి ఉంటే వారిని పట్టుకోవడం సులువవుతుంది. ఆరు నెలల క్రితం వైరా బస్టాండ్‌లో ఒక మహిళ బస్సు ఎక్కుతుండగా మహిళ హ్యాండ్ బ్యాగులో సుమారు రూ. 20 లక్షలు విలువ చేసే బంగారపు వస్తువులు చోరీకి గురయ్యాయి. అదే విధంగా ఏపీ చెందిన ఓ వ్యక్తి తమ బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వెళ్తున్న క్రమంలో ఆర్టీసీ బస్టాండులో తన బ్యాగులో ఉన్న బంగారు నాన్‌తాడు కూడా చోరీకి గురైంది. ఇన్ని ఘటనలు జరుగుతున్న పోలీస్ యంత్రం నిఘానేత్రాలపై దృష్టి సారించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు.

ఆలయంలో ఎమ్మెల్యే పూజలు


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

వైరా: వైరా రిజర్వాయర్ వద్ద ఉన్న దాసాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక గోత్ర నామాలు అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, ఎస్సై మేడా ప్రసాద్‌లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ చావా శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ మన్నేపల్లి శ్రీనివాసరావు, సభ్యులు జాలాది తిరుపతిరావు, చింతనిప్పు వెంకటేశ్వరరావు, పాపినేని రమేష్, రామకృష్ణ, పోలూరి లక్ష్మయ్య, పాపినేని రమేష్, మాడపాటి కిషోర్, హరిరమేష్ పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

కారేపల్లి: ఐక్య ఉద్యమాలతోనే ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం అవుతాయని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి డీఎస్.నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని రేలకాయలపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఆ సంఘం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మండలాధ్యక్షుడు ఎం.నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి మంగీలాల్, గంగాధర్, హెచ్‌ఎం కాంతారావు, తార, సక్రాం, వెంకటేష్, పద్మ, సీహెచ్ వెంకటేశ్వర్లు, మాన్‌సింగ్ పాల్గొన్నారు.


కారేపల్లి: క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు


బోనకల్‌లో..

బోనకల్: టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్‌ను ఎమ్మార్సీ కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. సంఘం జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు, మండలాధ్యక్షుడు ప్రీతమ్, బాబు, చంద్రప్రసాద్, రామకృష్ణ, రమేష్, గోపాల్‌రావు, సౌభాగ్య పాల్గొన్నారు.

డీసీసీబీ క్యాలెండర్లు..

కల్లూరు: రైతులకు ప్రతీ సంవత్సరం అందించే క్యాలెండర్లను సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు మంగళవారం డీసీసీబీ బ్యాంక్ వద్ద ఆవిష్కరించారు. బ్యాంక్ మేనేజర్ నాగళ్ల రాణి, అసిస్టెంట్ మేనేజర్ సత్తి పుష్ప, సూపర్‌వైజర్ షేక్ జానిమియా, బ్యాంక్ సిబ్బంది ఖలీద్, భాస్కర్, రైతులు పసుమర్తి మోహనరావు, మాదాల వెంకటేశ్వరరావు, షేక్ కమ్లి, దార్ల నరసింహారావు, ఉప్పు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏన్కూరు: తెలంగాణ గురుకుల విద్యాలయ ఉపాధ్యాయ సంఘం(ట్రిటా) క్యాలెండర్లను స్థానిక గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ తుడి శ్రీనివాసరెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ స్వప్న, డిప్యూటీ వార్డెన్ వేమురాజు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సునీల్, విజయ్‌కుమారి, శ్రీనివాసరెడ్డి, రవికుమార్, సుమలత, కుటుంబరావు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.


కల్లూరు: డీసీసీబీ క్యాలెండర్ల ఆవిష్కరణ..


ఏన్కూరులో..

విద్యార్థుల్లో సామర్థ్యాలు పెంచాలి


మాట్లాడుతున్న ఎంఈఓ ప్రభాకర్‌రావు

ఎర్రుపాలెం: విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలను మరింతగా పెంచాలని ఎంఈఓ వై.ప్రభాకర్‌రావు అన్నారు. మండలంలోని బనిగండ్లపాడు, మీనవోలు, ఎర్రుపాలెం, రేమిడిచర్ల గ్రామాల్లోని పాఠశాలలను మంగళవారం ఎనిమిది టీంల అధికారులు తనిఖీ చేశారు. టీమ్ లీడర్లు పి ప్రభాకర్‌రెడ్డి, ఎం.ప్రసాదరావు, నోడల్ ఆఫీసర్ బి.మురళీమోహన్‌రావు, ప్రధానోపాధ్యాయులు, రిసోర్స్‌పర్సన్లు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

చింతకాని: మండల పరిధిలోని నేరడ గ్రామంలో మేకపోతుల వీరభద్రంకు మంజూరైన రూ.60వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం ఉపసర్పంచ్ దూసరి గోపాలరావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ దస్తగిరి, మట్టా రవి, ఆదినారాయణ, నరేష్, సాగర్, నర్సింహారావు, షేక్ సైదా, పఠాన్ సోందు, అన్నపురెడ్డి పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

టీబీపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న వైద్యసిబ్బంది

మధిర: టీబీ వ్యాధిపై దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని బయ్యారం, అల్లీనగరం గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర గ్రామసభలో మంగళవారం కళాజాత నిర్వహించి అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది కౌసల్య, లీల, సునీల, నాగేశ్వరరావు, సందీప్, ప్రభాకర్, శివ, పంచాయతీ కార్యదర్శి శ్రీలత పాల్గొన్నారు.

అక్షింతల పంపిణీ ప్రారంభం

సత్తుపల్లిరూరల్: అయోధ్య శ్రీరాముల పవిత్ర అక్షింతలను గడగడపకు పంచే కార్యక్రమాన్ని ఎన్టీఆర్ నగర్, కృషి బైపాస్ రోడ్డులో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతీ ఇంటికి అక్షింతలు, కరపత్రం, అయోధ్య రామమందిర చిత్రపటం పంపిణీ చేశారు. కమిటీ సభ్యులు చిళ్లవెంకటేశ్వరరావు, మధు, వెంకటరమణ, పాపారావు, నర్సిరెడ్డి, కేఎస్ఎస్ రాజు, నీరుడు రాజేష్, రామకృష్ణ, శారద, పద్మ, అరుణ, రాధ, పాల్గొన్నారు.

'కట్టా' సేవలు మరవలేనివి

కల్లూరురూరల్: మాజీ ఎమ్మెల్యే కట్టా వెంకటనర్సయ్య సేవలు మరువలేనివని నాయకులుల అన్నారు. కట్టా వెంకటనర్సయ్య వర్ధంతి సందర్భంగా మండలంలోని పోచవరంలో ఆయన కాంస్య విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, రవికుమార్, విజయ్‌కుమార్, కట్టా గాంధీ, నాగవేణి, సత్యం, నాయకులు కోటయ్య, భాస్కర్‌రావు, వీరవెల్లి రఘు, సర్పంచ్ అన్నపూర్ణమ్మ పాల్గొన్నారు.

నిష్పక్షపాతంగా పథకాలు అందిస్తాం..

కొనసాగుతున్న ప్రజాపాలన

సత్తుపల్లిటౌన్: అర్హులైన ప్రజలందరికీ నిష్పక్షపాతంగా ఆరు గ్యారంటీల పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. సత్తుపల్లి మున్సిపాల్టీలోని 10, 19వ వార్డులలో జరిగిన ప్రజాపాలన వార్డు సభల్లో మంగళవారం ఆమె ప్రజల నుంచి దరఖాస్తు స్వీకరించారు. మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, వైస్ చైర్మన్ తోట సుజలరాణి, కమిషనర్ కె.సుజాత, తహసీల్దార్ యోగీశ్వర్‌రావు, కౌన్సిలర్లు ఎస్‌కె.నాగుల్‌మీరా, కంటే నాగలక్ష్మి, విజయనిర్మల, సొసైటీ ఉపాధ్యక్షుడు గాదె చెన్నారావు, ఎండి.కమల్‌పాషా పాల్గొన్నారు.

అప్పుల ఊబిలోకి నెట్టిన కేసీఆర్..

వైరారూరల్: రాష్ట్రాన్ని తొమ్మిదిన్నరేళ్ల పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం మిగులు ఆదాయం కలిగిన తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ దుయ్యబట్టారు. మండలంలోని విప్పలమడక, లింగన్నపాలెం, అష్ణగుర్తి, గొల్లెనపాడు గ్రామాల్లో మంగళవారం జరిగిన ప్రజాపాలన గ్రామసభలను ఆయన సందర్శించి లబ్ధిదారుల దరఖాస్తులను పరిశీలించారు. మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, సర్పంచ్ తుమ్మల జాన్‌పాపయ్య, నాయకులు శీలం వెంకటనర్సిరెడ్డి, సీతరాములు, బీడీకే రత్నం, గుమ్మా రోశయ్య, కట్ల రంగారావు, దాసరి దానియేలు కట్ల సంతోష్, మచ్చా బుజ్జి పాల్గొన్నారు.

మధిర: మధిర మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డుకు సంబంధించి స్థానిక ఎస్సీ బాలుర వసతి గృహంలో ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత, మున్సిపల్ కమిషనర్ అంబటి రమాదేవి, మున్సిపల్ ఇంజనీర్ నరేష్ రెడ్డి, కౌన్సిలర్ మల్లాది వాసు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: మండలంలోని మామునూరు, చొప్పకట్లపాలెం, పెగళ్ళపాడు, తెల్లపాలెం గ్రామాల్లో అధికారులు ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, తహసీల్దార్ ఉషాశారద దరఖాస్తులు స్వీకరించారు. సర్పంచ్‌లు మారాబత్తుల మోహన్‌రావు, వడ్లకుంట పద్మ, సగ్గుర్తి రాజేశ్వరి, పెరుగు రామకృష్ణ, ఐసీడీఎస్ ఏసీడీపీఓ కృష్ణశ్రీ, ఏఓ కె విజయభాస్కర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది పాల్గొన్నారు..


వేంసూరు: అధికారులకు సూచనలిస్తున్న ఆర్డీఓ అశోక్ చక్రవర్తి

కారేపల్లి: మండలంలోని బాజుమల్లాయిగూడెం, బోటితండా, తొడితలగూడెం, పోలంపల్లి, వెంకిట్యాతండా, గిద్దెవారిగూడెం గ్రామ పంచాయతీల్లో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరించారు. తహసీల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీఓ చంద్రశేఖర్, నాయిబ్ తహశీల్దార్ లక్ష్మి, మండల స్పెషలాఫీసర్ అజయ్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరేందర్, ఏఓ కె.ఉమామహేశ్వరరెడ్డి, ట్రాన్స్‌కో ఏఈ విజయ్‌కుమార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఉమాశంకర్, కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, ఆలోతు ఈశ్వరీబాయి, సర్పంచ్ కుమార్, భద్రునాయక్, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

వేంసూరు: మండల పరిధిలోని దుద్దెపూడి, భీమవరం, కల్లురుగూడెం,లచ్చన్నగూడెం గ్రామ పంచాయితీల్లో అధికారులు ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తుల స్వీకరణను ఆర్డీఓ అశోక్ చక్రవర్తి పరిశీలించారు. తహసీల్దార్ ఎంఏ.రాజు, ఎంపీడీఓ రమేష్, ఎంపీఓ రంజిత్ కుమార్, ఏఓ రాంమోహన్, ఏపీఎం శ్రీనివాసరావు, ఆర్ఐ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

చింతకాని: మండల పరిధిలోని చింతకాని, తిమ్మినేనిపాలెం, లచ్చగూడెం, మత్కేపల్లి గ్రామాల్లో అధికారులు అర్హుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ట్రాన్స్‌కో ఏడీ తిలక్ అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, వైస్ ఎంపీపీ గురిజాల హనుమంతరావు, సర్పంచ్‌లు బండి సుభద్ర, దమ్మాలపాటి శ్రీదేవి, గురిజాల ఝాన్సీ, తిరుపతి కొండలరావు, ఎంపీటీసీలు మేకనబోయిన రాంబాబు, తిరుపతి భాగ్యలక్ష్మి, మండల ప్రత్యేకాధికారి సతీష్, ఎంపీడీఓ శ్రీనివాసరావు, తహసీల్దార్ రమేష్, ఎంపీఓ మల్లెల రవీంద్రప్రసాద్, మండల వ్యవసాయాధికారి పల్లెల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.


మధిరలో..

ముదిగొండ: మండలంలోని మాదాపురం, ఎడవల్లి, కమలాపురం, గంధసిరి గ్రామాల్లో గ్రామసభలు కొనసాగాయి. ఎడవల్లిలో మధిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆర్డీఓ గణేష్ రికార్డులు తనిఖీ చేశారు. తహసీల్దార్ రామారావు, ఎంపీడీఓ అశోక్ కుమార్ సర్పంచులు వల్లూరి వరలక్ష్మి, చెరుకుపల్లి వెంకటేశ్వర్లు, వేణుగోపాల్ రెడ్డి, రాజుల సీతమ్మ ముదిగొండ సొసైటీ డైరెక్టర్ వనం ప్రదీప్తా బాబు, ఎంపీటీసీ ఆదినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొణిజర్ల: మండలంలో తీగలబంజర, సాలెబంజర, చిన్నగోపతి, పెద్దగోపతి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఎంపీడీఓ కె.మహాలక్ష్మి, తహసీల్దార్ ఎండీ.తఫజల్ హుస్సేన్, సర్పంచ్‌లు షేక్ అఫ్జల్‌బీ, లకావత్ నీల, మహేష్, తడికమళ్ల దానియేలు, ఎంపీఓ ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు,

బోనకల్: మండలంలోని మోటమర్రి, రాయన్నపేట, జానికీపురంలో ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించారు. ఎంపీడీఓ అశోక్, తహసీల్దార్ పున్నంచందర్ దరఖాస్తుల తీరును పరిశీలించారు.

తల్లాడ: మండలంలోని తల్లాడ, నారాయణపురం, కేశ్వాపురం, ముద్దునూరు గ్రామాల్లో ప్రజా పాలన గ్రామ సభలు జరిగాయి. నారాయణపురం గ్రామసభలో ఎమ్మెల్యే మట్టా రాగమయి పాల్గొని ప్రసంగించారు. సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, ఎంపీడీఓ కె.శ్రీదేవి, తహసీల్దార్ రవికుమార్, దగ్గుల రఘుపతిరెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, ఏఈ అశోక్, ఈఓ ఉమా, పొట్టేటి బ్రహ్మారెడ్డి, గొడుగునూరి లక్ష్మీరెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.


సత్తుపల్లిటౌన్: దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి


వైరారూరల్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్


చింతకాని: దరఖాస్తులను పరిశీలిస్తున్న ట్రాన్స్‌కో ఏడీ తిలక్


ఎర్రుపాలెంలో..


కొణిజర్ల: చిన్నగోపతిలో..


కల్లూరు రూరల్: పుల్లయ్యబంజరలో..

కల్లూరు రూరల్: మండలంలోని పేరువంచ, పుల్లయ్య బంజర, ముచ్చవరం, ఓబుల్‌రావు బంజరుల్లో ప్రజాపాలన సభలు నిర్వహించారు. తహసీల్దార్ సాంబశివుడు, ఎంపీడీఓ రవికుమార్, ఏవో రూప, ఏఈ గణేష్, సర్పంచ్‌లు కృష్ణవేణి, అంకిరెడ్డి, అనూష, వెంకటేశ్వరావు, మాన్సింగ్, తిరుపతయ్య, ఐకేపీ ఏపీ వెంకటరామారావు తదితరులు ఉన్నారు.


తల్లాడలో..


బోనకల్: ఆళ్లపాడులో..


కారేపల్లిలో..


ముదిగొండ: కమలాపురంలో..